సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

విశాలాంధ్ర-రాజాం : రాజాం పట్టణంలో అక్రమంగా డొమెస్టిక్ సిలిండర్లను వాడుతున్న పలు హెూటళ్లపై రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు దాడులు చేసి 16 వంట గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. పలు హెూటలలో, బేకరీలో దాడులు చేసి కమర్షియల్ బదులుగా డొమెస్టిక్ సిలిండలను వాడుతున్న వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. గృహ వినియోగానికి సరఫరా చేసే వంటగ్యాసును ఎవరైనా వ్యాపార అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకూ సీపీఐ పోరుబాట

విశాలాంధ్ర-నెల్లిమర్ల : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు సిపిఐ పోరబాట నిర్వహిస్తుందని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు అన్నారు. శుక్రవారం నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో పేదలకు ఇంటి కోసం దరఖాస్తులు నింపి ఇంటింటికి వెళ్లే అందజేయడం జరిగిందని, పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాల కోసం ప్రభుత్వానికి లబ్ధిదారులతో కలిసి గత నెల 13న తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు అందజేయడం జరిగిందని అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీలో గత వైసిపి ప్రభుత్వం 1400 మంది లబ్ధిదారులకు పట్టాలు మంజూరుచేసి రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా అందజేయడం జరిగిందని అయితే ఆస్థలాలు లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడానికి అనువుగా లేదని వాటిని తిరస్కరించారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అయినా అర్హులైన నిరుపేదలకు నగర పంచాయతీలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కాల అప్పలసూరి పాల్గొన్నారు.

రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుపై అవగాహన ర్యాలీ

మండల వ్యవసాయ అధికారి కే రవీంద్ర

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండలంలో వినాయక పల్లి ధర్మవరం గ్రామాలలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ శాఖ అధికారి కే.రవీంద్ర పాల్గొని వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను ఆధార్ వరహాలు రైతులకు అందిస్తుందని తెలియజేస్తూ గుర్తింపు సంఖ్య ఆవశ్యకతను రైతు సోదరులకు తెలియజేయడం జరిగింది అదేవిధంగా రాబోయే రోజుల్లో ఈ నెంబర్ ఉంటేనే వివిధ రకాల కేంద్రం రాష్ట్రం ప్రభుత్వ పథకాల రాయితీలు , పి ఏం కిసాన్, అన్నదాత సుఖీభవ మరియు యంత్రికరణ వంటివి వర్తిస్తాయని తెలియజేశారు వినాయక పల్లి మరియు ధర్మవరం గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రాన్ని చేరుకుని అక్కడ పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో లింక్ అయినటువంటి ఫోన్ నెంబర్లు, తీసుకువెళ్లినట్లయితే ఈ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు జరుగుతుందని దీనిని రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ రవి, ఏపీ సీ యన్ ఎఫ్ కృష్ణ, గ్రామ సర్పంచులు రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

తెర్లాం పోలీస్ స్టేషన్‌కు 10 బారికేడ్లు అందజేత

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో శుక్రవారం క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ బొబ్బిలి బ్రాంచ్ వారు, క్రెడిట్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్ కార్పొరేట్ సోసియల్ రెస్పాన్సిబులిటి కింద రద్దీ ప్రాంతాల్లో రోడ్డుపైన ట్రాఫిక్ సమస్యలు నివారించడంలో భాగంగా తెర్లాం పోలీస్ స్టేషన్‌కు బారికేడ్లు(10) అందించారు. ఈకార్యక్రమంలో తెర్లాం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఎస్ఐ బి.సగరబాబు, క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు విశాఖపట్నం డివిజనల్ మేనేజర్ వెంకట రమణ, లైజన్ అధికారి రమేష్‌బాబు, ఏరియా మేనేజర్ పి.చక్రధర్‌రావు, బ్రాంచ్ మేనేజర్ ఆర్.తిరుపతిరావు, కే.బాషా స్థానిక బ్రాంచ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు సిపిజి ఎక్కడ కంపెనీ సిఎస్ఆర్ కార్యకలాపాలను అభినందించారు. కాగిల్ కంపెని కార్య కలాపాలు 18 రాష్ట్రాలలో విస్తరించి ఉన్నవి మొత్తం 2061 బ్రాంచెస్ ఉన్నవి. అన్నీ బ్రాంచిల పరిధిలో సిఎస్ఆర్ ఆక్టివిటీస్ నిర్వహించడం మన 2 తెలుగు రాష్ట్రాలలో ఉన్న 62 బ్రాంచ్‌ల పరిధిలోగల పోలీస్ స్టేషన్‌లకు, గవర్నమెంట్ హాస్పిటల్‌లకు, స్కూల్‌లకు, అంగన్వాడీ సెంటర్స్‌కు సిఎస్ఆర్ ఆక్టివిటీస్ నిర్వహించి ప్రజలకు అవసరం ఉన్న మెటీరియల్స్ ఇవ్వడం జరిగినది అని తెర్లాం ఎస్ ఐ సాగర్ బాబు విలేకర్ల తో తెలిపారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖలో వివిధ హెూదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ పోలీసు కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించుటలోభాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని తెలిపారు.

నాటు సారాను సమూలంగా నిర్మూలించేందుకు కృషి

ప్రొఫెషనల్ ఎక్సైజ్ & ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్రరావు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : నాటు సారాను సమూలంగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నామని దీనిలో భాగంగా శుక్రవారం నుండి నవోదయం20 కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రొఫెషనల్ ఎక్సైజ్ & ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్రరావు అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూనాటు సారా పై ప్రజల్లో అవగాహన కల్పించి రాష్ట్రంలో నాటుసారాను సమూలంగా నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమంను ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా విజయనగరం, పార్వతీపురం(మన్యం) జిల్లాలో 163 నాటుసారా ప్రాభవిత ప్రాంతాలను గుర్తించామన్నారు. విజయనగరం జిల్లాలో 26, పార్వతీపురం జిల్లాలో 137 గ్రామాలను గుర్తించామని ఈ గ్రామాలను ఒక్కో ఎక్సైజ్ అధికారికి రెండు నుండి మూడు గ్రామాలు దత్తత ఇచ్చి ఆయా గ్రామాల్లో నాటుసారా పూర్తిగా నిర్మూలించడం వీరి బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు వివిధ రూపాల్లో నిర్వహిస్తున్నామన్నారు. అన్నీ శాఖలు సమన్వయం చేసుకొని రానున్న ఆరునెలల్లో సారారహిత జిల్లాలుగా విజయనగరం మరియు పార్వతీపురం జిల్లాలను తీర్చిదిద్దహడానికి ఎక్సైజ్ శాఖ పూర్తిస్థాయి కార్యాచరణ ప్రణాళిక ప్రారంభించమన్నారు. నాటుసారా వలన కలిగే దుష్ప్రభావాలు పై అవగాహన ర్యాలీ కళాజేత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రచారరథంతో ప్రజలకు వివరిస్తామన్నారు. అలాగే ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల్లో నాటు సారా తయారీ కేంద్రాలపై అక్కడి అధికారులతో సమన్వయం చేసుకొని దాడులు నిర్వహిస్తామన్నారు . అలాగే నాటు సారా తయారీ చేసిన, అమ్మిన, కొన్న, శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు రానున్న కాలంలో వీటన్నిటిపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు.

మహిళలు హక్కుల కోసం ఉద్యమం : ఐద్వా జిల్లా కార్యదర్శి రమణమ్మ పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దేశంలో, రాష్ట్రంలో రోజు రోజుకు మహిళలు పై పెరుగుతున్న హత్యలు, అత్యాచారాలు పైన, మహిళా హక్కుల కోసం పోరాటం చేయాలని, అధోక్యతే మార్గం అని ఐద్వా జిల్లా కార్యదర్శి పి రమణమ్మ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎల్‌బిజి నగర్‌లో జరిగిన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల మహిళలు ఉద్యమం చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం మహిళల కిచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయ లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళ 15,000, డ్వాక్రా రుణాలు, ఇవన్నీ తక్షణమే అమలు చేయాలని కోరారు. ఒంటరి మహిళలకి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుణ్యవతి, కుమారి, రమాలక్ష్మీ, ముచ్చు వాణి , నగర కార్యదర్శి లక్ష్మీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

మొండి బకాయిలపై నగర పాలక సంస్థ దృష్టి

విశాలాంధ్ర-విజయనగరం : దీర్ఘకాల పన్ను బకాయిలను విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది అధిక మొత్తంలో రాబడుతున్నారు. సహాయ కమిషనర్ కే. అప్పలరాజు నేతృతంలో రెవెన్యూ సిబ్బంది ఈరోజు కూడా వివిధ ప్రాంతాలలో మొండి బకాయిదారులు వద్దకు వెళ్లి తక్షణమే పన్ను చెల్లించాలని పట్టుబట్టారు. దీంతో చాలామంది పన్నులను చెల్లించారు. కొంతమంది నగదు రూపంలో,చెక్కులు రూపేనా మరి కొంతమంది చెల్లించారు. ఈసందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రజలు తమ ఆస్తి పన్నులు, ఖాళీ స్థలముల పన్నులు, నీటి చార్జీలను వెంటనే చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. శతశాతం పన్ను వసూలే లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామన్నారు. ఇందుకోసం సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పన్నులు చెల్లించని వారు వడ్డీ భారం కూడా భరించాల్సి వస్తుందన్నారు. పన్నులు చెల్లింపులకు వసూలుబాటు నిమిత్తం ఒక ఆర్థిక సంవత్సరాన్ని నాలుగు త్రైమాసికాలుగా విభజించడం జరిగిందన్నారు. అయినా గాని చాలామంది పన్నులు చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలు చెల్లించిన పన్నులతోనే నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. న్యాయ బద్ధంగా ప్రతి ఒక్క ఆస్తిదారుడు విధిగా నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించాల్సిందేనని అన్నారు. లేని పక్షంలో ఇళ్ల కులాయి కనెక్షన్లను, కరెంటు కనెక్షన్లను నిర్ద్వందంగా తొలగించి వేస్తామని స్పష్టం చేశారు. పన్నులను విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో గాని, సచివాలయాలలో గాని నేరుగా చెల్లించవచ్చన్నారు. లేదా వాట్సాప్ ఆన్లైన్లో గాని చెల్లించే అవకాశం కూడా ఉందన్నారు.

ఉత్తరాంధ్రను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం

టిడిపి యువజన జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితో ఉత్తరాంధ్రలో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లిలో తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణంపై చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం రాగానే ఆయన భోగాపురం విచ్చేసి ఎయిర్ పోర్ట్ నిర్మాణం సమీక్ష చేశారని తెలిపారు. 2026 జూలై నాటికి ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులు పూర్త కానున్నాయన్నారు. ఎయిర్పోర్ట్ పూర్తయితే జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది అని కిమిడి తెలిపారు. విశాఖపట్నంలో ఐటీ కంపెనీలను ఏర్పాటు చేసేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ఐటీ రంగం అభివృద్ధిపై నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని చెప్పారు. ఆయన కృషితోనే విశాఖకు టిసిఎస్, గూగుల్, ఇన్ఫోసిస్ కంపెనీలో ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. విశాఖపట్నం ఐటిలో అద్భుతంగా అభివృద్ధి చేసేందుకు లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. దీనికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తరాంధ్రలోనే ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చంద్రబాబునాయుడు నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అడుగులు వేస్తున్నారన్నారు. విశాఖకు మెట్రో ప్రాజెక్టుకు 100% సాయం చేయాలంటూ కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి వినతిపత్రం అందజేశారన్నారు. మెట్రో ప్రాజెక్టును విశాఖపట్నం వరకే కాకుండా విజయనగరం శ్రీకాకుళం వరకు తీసుకొస్తే మూడు జిల్లాలు కలిసిపోయి మరింత అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ విషయాన్ని చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

అంగరంగ వైభవంగా జామి ఎల్లారమ్మ జాతర

- జాతరకు పోటెత్తిన భక్త జనం
- ఘనంగా అమ్మవారి ఊరేగింపు
- ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి

విశాలాంధ్ర-జామి : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దేవతగా విరాజిల్లుతున్న జామి శ్రీఎల్లారమ్మ అమ్మవారి జాతర శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. గురువారం నుంచి జాతర ప్రారంభం కాగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. గురువారం తొలేళ్ళ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రవేశం సందర్భంగా నిర్వహించిన ఊరేగింపుకు వేలాదిగా భక్తులు అమ్మవారి వెంట తరలి వచ్చారు. ఉత్సవ నిర్వాహకురాలు అల్లు పద్మ ముందుగా కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి ఊరేగింపు ప్రారంభించారు. తెల్లవారు జామున ఆలయ ప్రవేశం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వివిద రకాల వేషదారణలు, సాంస్కృతిక కార్యక్రమాలను యువనేతలు డా. అల్లు రాజేష్, అల్లు అవినాష్‌లు పర్యవేక్షణ చేసారు.

జాతరకు పోటెత్తిన భక్త జనం : శుక్రవారం అమ్మవారి జాతరలో ప్రధానమైన తీర్థంకు భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. జామి బస్టాండ్ నుంచి ఆలయం వరకు వున్న రహదారిలో మధ్యాహ్నం నుంచి ఇసుక వేస్తే రాలనంతగా భక్తులు తరలి వచ్చారు. ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జామి ఎస్ఐ వీర జనార్ధన్ నిరంతరం తన సిబ్బందితో పాటు పహారా కాసారు. ఆలయంవద్ద రద్దీ లేకుండా ఎప్పటికప్పుడు దేవాదాయశాఖ ఇవో ఎం.ప్రసాదరావు తగిన చర్యలు తీసుకున్నారు. భక్తులకు చేసిన ఏర్పాట్లు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

జిల్లాలో అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు

- కలెక్టర్‌తో ఎం.పి.కలిశెట్టి అప్పలనాయుడు భేటీ
- అల్లూరి సీతారామరాజు స్మారకానికి రూ.10 లక్షలు కేటాయింపు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పల నాయుడు శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఎం.పి.లాడ్స్ నిధులు విడుదలపై చర్చించారు. ప్రతిపాదించిన పనులన్నింటినీ వెంటనే చేపట్టేందుకు వీలుగా అవసరమైన అనుమతులు మంజూరుచేసి పనులు ప్రారంభించేలా ఆదేశాలిస్తామని కలెక్టర్ చెప్పారు. అనకాపల్లి జిల్లా కె.డి.పేటలో స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు సమాధి వద్ద అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన ఎం.పి. నిధుల నుంచి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కోరిన మేరకు రూ.10 లక్షలు మంజూరు చేశామని, ఆ నిధులను అనకాపల్లి జిల్లా యంత్రాంగానికి పంపించాలని ఎం.పి. కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో చేపడుతున్న ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టాల్సిన పనులపై కూడా ఎం.పి. జిల్లా కలెక్టర్ తో చర్చించారు.

పోలీస్ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

400 మంది గిరిజనులకు ఉచిత వైద్యం మందులు పంపిణీ

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం ఏరకందరవలస గిరిజన గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలమేరకు పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా డీఎస్పీ జి.భవ్యరెడ్డి పాల్గొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డీఎస్పీ జి.భవ్యరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు గిరిజన మహిళలు ఆరోగ్యంగా ఉండాలని వైద్య సేవలకు దూరంలో ఉంటారని వైద్యం అందుబాటులో ఉండాలని ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటుచేసి మారుమూరు గ్రామాల్లో ఉన్న సూమారు 13 గ్రామాలకు చెందిన గిరిజనులను 8 ఆటోలో ఆయా గిరిజన గ్రామాలకు వెళ్లి మెగా వైద్యశిబిరంకు తీసుకువచ్చారు. గిరిజనులకు క్యాన్సర్ థైరాయిడ్ సాధారణ వ్యాధులు సంబంధించిన ప్రత్యేక వైద్యులు వైద్య సేవలు అందించారు. అనేకమంది గిరిజన మహిళకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరానికి ఉచిత వైద్యం, మందులు పంపిణీ, భోజన వసతి కల్పించి మెగా వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేసిన పట్టణ సీఐ సతీష్ కుమార్ ని ప్రత్యేక అభినందనలు తెలిపారు. పోలీసులు విధులతోపాటు సామాజికసేవలో ముందంజలో ఉంటారని తెలిపారు. అనంతరం డిఎస్పి భవ్య రెడ్డి గిరిజన మహిళలతో మాట్లాడుతూ మార్చి నెలలో ఒకటి నుండి ఎనిమిదో తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వైద్య సదుపాయాల కోసం అడిగి తెలుసుకున్నారు. ఎరకందొరవలసలో మెగా వైద్య శిబిరానికి చుట్టుపక్కల 13 గ్రామాల నుంచి వందలాదిమంది గిరిజనులకు బొబ్బిలి సిహెచ్సి, పిరిడి పిహెచ్సి, బొబ్బిలి క్వీన్స్ ఎన్ఆర్ఐ, వైజాగ్ ఒమేగా ఆసుపత్రుల నుండి ప్రత్యేక వైద్య నిపుణులు 10మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని, వైద్య సహాయాన్ని అందించారు. ఈ మెగా వైద్యశిబిరానికి దంత వైద్యులు రేణుక, లోక్ అభినయ, సిహెచ్ మౌనిక, పిరిడి పీహెచ్సీ వైద్యులు భరద్వాజ్, సంతోష్ కుమారి, డాక్టర్ రోజాకుమారి, అభ్యుదయ విద్యా సంస్థలు ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా శారద, ఎస్సై రమేష్, ఏఎస్ఐ బివి రమణ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటిన్‌కు స్థల పరిశీలన

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి కేంద్రంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు మంజూరు చేసిన అన్నకేంటిన్ నిర్మాణం కొరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం చేపట్టుటకు శుక్రవారం శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు సూచనలతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు ఆధ్వర్యంలో సంభందిత ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులతో సదరు నిర్మాణ స్థలం ను పరిశీలించారు. ఈ సంధర్భంగా శ్రీ కిమిడి రామ్ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ పేదల, బడుగు, బలహీన వర్గాలు కడుపు నిండా భోజనం చేసే అవకాశం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్ర బాబు నాయుడు, విధ్యా శాఖ మాత్యులు నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో చీపురుపల్లి మండల కూటమి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విషనరీ శ్రీనివాసరావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్లు రమణ, పార్లమెంటరీ కమిటీ మెంబర్ హారతి సాహూ, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రతినిధి సబ్బి సోనియా తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ రంగంలో నియామకాలు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బ్యాంకింగ్ రంగంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు వెంటనే నిలుపుదల చేసి శాశ్వత ఉద్యోగాలు కలివించాలి కోరుతూ శుక్రవారం బ్యాంక్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో స్థానిక స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు బివి ప్రసాద్ రావు కార్యదర్శి కే మురళి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిలుపుదల చేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలన్నారు ఈనెల యూ ఎఫ్ బి యు ఇచ్చిన పిలుపులో భాగంగా రెండు రోజులు సమ్మె చేస్తున్నామన్నారు వెంటనే బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రవికుమార్, నాగభూషణ్ రావు, అశోక్ నాయక్, శ్రావణ్, పి శ్రీనివాసరావు ,గుప్తా తదితరులు పాల్గొన్నారు.

8న కబడ్డీ జట్లు ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : ఈనెల 14 నుండి 16 వరకు కడప జిల్లాలో జరగబోయె రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల ఉమ్మడి కబడ్డీ చాంపియన్షిప్ లో పాల్గొనే ఉమ్మడి విజయనగరం జిల్లా సబ్ - జూనియర్ బాల, బాలికల జట్లు ఎంపిక ఈ నెల 8 శనివారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక సిటిక్లబ్ ఆవరణలో జరుగును. ఈ ఎంపికలలో పాల్గొనదలచిన క్రీడాకారులు 16 సంవత్సరంలు లోపు వుండి 55 కేజీలు లోపు బరువు ఉండాలని ,వయస్సు 30-3 -2009 తర్వాత పుట్టిన వారై ఉండాలిని జిల్లా కబాడీ సంఘం చైర్మన్ ఐవిపి రాజు, అధ్యక్షులు ఏ. రంగారావు దొర, కార్యదర్శి కె.వి ప్రభావతి ,ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మణరావు తెలిపారు. వివరాలకు 9949721949 నెంబర్ కు సంప్రదించవలెనని అన్నారు.

సీతంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జ్యోతిష్యరాలు, సాహితీవేత్త మహాలక్ష్మి, టైల్స్ రంగంలో వ్యాపారవేత్త హారిక మంగమ్మ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీమూర్తి గొప్పతనాన్ని వివరిస్తూ, స్త్రీలు సంకల్పబలముతో ఏమైనా సాధించగలరన్నారు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. స్త్రీలు స్వయంకృషితో ఏ రంగంలోనైనా రాణించగలరని తెలియజేశారు. మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా అధ్యాపకులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను, మహిళా అధ్యాపకులను కళాశాల యాజమాన్యం సత్కరించారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి.శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి, మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మద్యం వేలం పాటలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తాం

విశాలాంధ్ర-రామభద్రపురం : గ్రామాలలో గొలుసు దుకాణాలు వేలంపాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు అన్నారు. శుక్రవారం మండలంలోని 22 గ్రామపంచాయతీల పెద్దలతో పోలీస్ స్టేషన్లో గొలుసు దుకాణాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన గ్రామ పెద్దల ను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామాలలో బహిరంగ మద్యం వేలం పాటలు వేయడం చట్టరీత్యానేరమని అన్నారు. వేలం పాటలకు గ్రామ పెద్దలు ప్రోత్సహించిన వారి పైన కూడా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కొన్ని గ్రామాలలో అనధికారిక వేలం పాటలు గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించినట్టు తమ దృష్టికి వచ్చిందని తక్షణమే వేలం పాటు ఉన్న గ్రామాలలో వేలం పాట రద్దు చేయాలని గ్రామస్తులు కోరారు. లేదంటే దాడులు చేసి కేసులు నమోదు చేయవలసి వస్తుందని అన్నారు. అలాగే గొలుసు దుకాణాలు నిర్వహించకుండా గ్రామ పెద్దలు గ్రామంలో గొలుసు దుకాణాలు నిర్వహించే వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆద్వర్యంలో వైద్యశిబిరం విజయవంతం



విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలో శుక్రవారం విజయనగరంకు చెందిన క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రి నిరవ్హఇంచిన ఉచిత వైద్యశిబిరం విజయవంతం అయింది. ఆసుపత్రి డైరక్టర్ దర్శిపూడి రమేష్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈశిభిరంలో దాదాపు 100మంది వరకు రోగులు తమ ఆరోగ్య తనిఖీలు చేయించుకున్నారు. రోగులకు అవసరమైన మందులను, బిపి, సుగర్ పరీక్షలను ఉచితంగా చేసారు. రెడ్‌క్రాస్ లైఫ్‌కమిటీ మెంబర్ బాలమురళి పర్యవేక్షణలో శ్రీఎల్లారమ్మ జాతర నేపధ్యంలో వైద్యశిబిరం నిర్వహించగా, కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది వి. కిరణ్‌కుమార్, పిఆర్‌వో సత్యనారాయణ, నర్సింగ్ సిబ్బంది సోనీ, పద్మలు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫ్రైడే డ్రైడే పాటించాలి

విశాలాంధ్ర-విజయనగరం : దోమల నియంత్రణకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం చక్కటి విధానమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. శుక్రవారం అన్ని సచివాలయాల పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పట్ల సచివాలయ కార్యదర్శులు ప్రజలకు మరింత అవగాహన పరిచారు. ఇంటింటికి వెళ్లి నీరు నిల్వ ఉన్న పాత్రలను, కుండీలను శుభ్రపరిచారు. తద్వారా ప్రజలలో చైతన్యాన్ని నింపారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నాడు ఫ్రైడే డ్రైడ్ కార్యక్రమాన్ని ప్రజలందరూ అవలంబించాలని అన్నారు. ముఖ్యంగా నీరు నిల్వ ఉన్నచోటే దోమలు వృద్ధి కేంద్రాలుగా తయారవుతాయని అన్నారు. కావున ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి టిడిపి నాయకులకు లేదు : వైసీపీ నాయకులు ధ్వజం

విశాలాంధ్ర-చీపురుపల్లి : వైయస్సార్సీపి అధ్యక్షుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించేస్థాయి అర్హత తెలుగుదేశం పార్టీ నాయకులు లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లాన త్రినాధరావు తదితరులు అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలోగల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం వైస్సార్ పార్టీ వాలంటీర్ విభాగం అధ్యక్షులు బెల్లాన త్రినాథరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దన్, సర్పంచ్ రఘుమండ త్రినాథ్, మాజీ పీఏసీఎస్ ప్రసిడెంట్ రేవల్ల సత్తిబాబు, ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య,హైస్కూల్ చైర్మన్ గవిడి సురేష్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత, స్థాయి తెలుగుదేశం నాయకులు కిమిడి రామమల్లిక్‌నాయుడు, జనసేన నాయకుడు విసినిగిరి శ్రీను తదితరులకు లేదని వారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకోసం అసెంబ్లీలో గట్టిగా ప్రశ్నించడానికి ప్రతిపక్ష హెూదా అడిగితే అధికార కూటమి పార్టీ భయపడి ఇవ్వడం లేదని అయినప్పటికీ జగన్ మోహన్‌రెడ్డి పత్రికా సమావేశం పెట్టి ప్రభుత్వాన్ని ప్రజాసమస్యల మీద నిలదీస్తే దానికి సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు దాటవేస్తున్నారని వారన్నారు. ఇకనైనా స్థాయి మరచి పనికిమాలిన విమర్శలు మాని ఏదయితే అబద్దపు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారో అవి అమలుచెయ్యకపోతే ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం వైస్సార్ పార్టీ వాలంటీర్ల విభాగం అధ్యక్షులు బెల్లానత్రినాథరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్ధనరావు, సర్పంచ్ రఘుమండ త్రినాథ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రేవల్ల సత్తిబాబు, ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య, స్కూల్ చైర్మన్ గవిడి సురేష్, దీనుపల్లి రాము, గవిడి రామకృష్ణ, వెంకీ, గణపతి పాల్గొన్నారు.

ఘనంగా సిర్లు పోతున్న, ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం

విశాలాంధ్ర-రాజాం : రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ సమీపంలోగల, శ్రీ సిర్లు పోతున్న,ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని శుక్రవారం రోజున పూజారి రాజు శర్మ, ఆలయ కమిటీ, శ్రీ మల్లికార్జున మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి వందలాది మంది భక్తులు వచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతరలో ముఖ్య ఆకర్షణగా సాయంత్రం 5 గంటలకు ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండం తొక్కడం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చక్కగా చేశారు.

సిర్లిపోతన్న-ఎల్లమ్మలను దర్శించుకున్న డాక్టర్ రాజేష్ : రాజాం పట్టణంలో ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో గత 40 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీశ్రీశ్రీ సిర్లిపోతన్న-ఎల్లమ్మ తల్లి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డా.తలే రాజేష్. అనంతరం ప్రధాన అర్చకులు దుశ్శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, డా.బి.నరేంద్ర, జి.హేమంత్, విష్ణుపాత్రుని.శంకర్, బెహరా తవుడు, నరసింహులు, దాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిర్లు ఎల్లమాంబ యాత్ర

విశాలాంధ్ర-చీపురుపల్లి : చెపురుపల్లిలోని కస్పా వీధిలో వలసిన శ్రీసిర్లు ఎల్లమాంబ జాతర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త అద్దూరి రామకృష్ణ సారధ్యంలో శుక్రవారం తెల్లవారుజాము నుండి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చీపురుపల్లి పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ప్రత్యేకించి వేప ఆకులు, ఉలవలు, బియ్యం, వంటి పూజా సామాగ్రితో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

చీపురుపల్లి ఆరాధ్య దైవం సిర్లి ఎల్లమాంబ

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి ప్రజల ఆరాధ్యదైవము మన కస్పావీధిలో వేంచేసి యున్న సిర్లు కురిపించే చల్లని తల్లి శ్రీశ్రీశ్రీ సిర్లు పోతన్న, యాల్లమాంబ అమ్మవారి నీ చీపురుపల్లి జడ్పిటిసి వల్లి రెడ్డి శిరీష దంపతులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఈరోజు సిర్లు యాల్లమాంబ తల్లిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జడ్పిటీసీ శిరీషలకు ఆలయ అనువంశిక ధర్మకర్త అద్దురి రామకృష్ణ ప్రత్యేక పూజాలు చేయించారు. ఈ సందర్భంగా వల్లి రెడ్డి శిరీష మాట్లాడుతూ సిర్లు యల్లమాంబ తల్లిని జాతర గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి తల్లి జాతర జరిగిన తరువాత వారం జరుగుతుందన్నారు. జంతు బలులు లేని జాతర యాల్లమాంబ తల్లి జాతరలో ఎటువంటి బలులు ఇవ్వరు. దర్శనానికి వచ్చే భక్తులు పడికట్టు ఇస్తారు. బియ్యం, ఉలవులు, పెసలు, పసుపు, కుంకుమలు, కర్రభరిణేలు, వేపారోమ్మలు పడిగా కట్టుకొని అమ్మవారికి సమర్పించడం జరుగుతుందన్నారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అన్నారు. పట్టణ ప్రజలు అందరూ తల్లిని దర్శించి మొక్కులు తీర్చుకుంటారు అని అన్నారు. ఈకార్యక్రమం ఎంపీటీసీ గెరిడి రామదాసు, శివాలయం డైరెక్టర్ ప్రభాత్ కుమార్, బాలా, పొడిమిటీవలస గణేష్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

వర్క్ ఫ్రం హోమ్ సర్వేను ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో సోమలింగాపురం, బుధరాయ వలస సచివాలయాల పరిధిలో వర్క్ ఫ్రం హెూమ్, ఇతర ప్రభుత్వ సర్వేలు నిర్వహించు విధానాన్ని ఎంపిడిఓ జి. బాస్కరరావు ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం సర్వేలను వేగవంతం చేసి, పారదర్శకంగా త్వరితగతిన పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికీ తెలియపరిచారు.

ఘనంగా ఎల్లమాంబ సినిమానోత్సవం

విశాలాంధ్ర-గంట్యాడ : ప్రతి సంవత్సరం ఆనవాయితీగా గంట్యాడ ఎల్లమాంబ సినిమానోత్సవం మంగళ వాయిద్యాలు మేళ తాళాలు నడుమ ఆలయ పూజారి కొండబాబు సిరుమాను రథాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అధిరోహించారు. సినిమాను శతకం పుట్ట నుంచి ప్రధాని వీధి మీదగా అమ్మవారి ఆలయం వరకు మూడుసార్లు తిరిగింది. వేలాదిగా భక్తులు అత్యంత క్రమశిక్షణతో భక్తితో ఉత్సవాన్ని తిలకించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గంట్యాడ ఎస్సై సాయి కృష్ణ ఆధ్వర్యంలో తమ సిబ్బంది సహకారంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా సినిమానో ఉత్సవం ముగిసింది.

జాతర సందర్భంగా కర్బూజా పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : నగరంలో రంజిని దియాటర్ సమీపంలో వున్నా ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా 100కేజీలు వాటర్ మిలన్ సీనియర్ మెకానిక్ పాలూరి శ్రీను శుక్రవారం గురజాడ అప్పారావు రోడ్‌లో పంపిణీ చేశారు, నేటికీ సుమారుగా 12 సంవత్సరాలుగా పంపిణీ చేస్తునట్టుగా అయన తెలిపారు. కార్యక్రమంలో పైడిరాజు, ప్రసాద్, పాపారావు, పాల్గొన్నారు.

రక్షణ చర్యలతో మామిడిలో లాభాలు : శాస్త్రవేత్త శాలిరాజు

విశాలాంధ్ర-చీపురుపల్లి : రైతులు తగిన రక్షణ చర్యలు చేపట్టడం ద్వారా ఈ సీజన్లో మెరుగైన ఫలితాలను సాధించగలరని నూజివీడు పరిశోధన కేంద్రం ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త జి. శాలి రాజు అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి, గరివిడి,మెరకముడుదాము మండలాలలోని మామిడి పంటలు సాగు చేస్తున్న పలు రైతుల క్షేత్రాలను ఉద్యోగవన శాఖ అధికారులతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మామిడి పంటల రక్షణ చర్యల పైన అవగాహన కల్పించారు. ప్రస్తుతం పనుకుల మామిడి రకాలు కాయ దసలో ఉన్నందున ప్రతి చెట్టుకి యూరియా 500 గ్రాములు పో టాస్ 500 గ్రాములు చెప్పిన ఎ రువులను వేసి తగిన నీటి సదుపాయాన్ని కల్పిస్తే కాయల సైజు మరింత పెరుగుదల వస్తుందని ఆయన రైతులకు వివరించారు. అదే విధముగా సువర్ణరేఖ రకాలకు 13 0 4 5 ఎరువుని లీటర్ నీటిలో ఐదు నుండి 10 గ్రాములు చొప్పున కలుపుకుని పిచ్చికారీ చేయడంతో మంచి ఫలితాలు పొందగలరు అన్నారు. బంగినపల్లి మామిడికాయల రకాలకు తామర పురుగు సోకే ప్రమాదం ఉన్నందున అధికారుల సూచన మేరకు ఎరువులను వాడినట్లయితే పంట ఫలితాలు వస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి సిహెచ్ చంద్రశేఖర్ వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పి4 సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-తెర్లాం : కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అదేశాల మేరకు వర్క్ ఫ్రొం హెూమ్ సర్వే త్వరిత గతిన పూర్తి చేయవలసిందిగా, మరియు శనివారం నుంచి ప్రారంభం అయ్యే పి4 సర్వే త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా విఆర్‌వోలకు సూచనలు ఇవ్వడం జరిగినది అని ఈ సమావేశంలో సూచనలు ఇవ్వడం జరిగినది అని ఎమ్‌డిఓ ఆర్.రాంబాబు విలేకర్లతో తెలిపారు.

జేఎన్‌టీయూ జివి పరిశోధక విద్యార్థి సుమహాసన్‌కు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ-గురజాడ విశాఖపట్నం జేఎన్‌టియు జివికు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి డాక్టర్ సింగుపురం సుమహాసన్ తన పరిశోధన కోసం డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. "క్లౌడ్ ఆధారిత ఎల్ ఓ టి లో ఆరోగ్య సంరక్షణ సెన్సరీ డేటా యొక్క భద్రతా, సమర్థవంతమైన ప్రసారం: నోడ్-లెవల్ విధానం" అనే అంశంపై ఆయన నిర్వహించిన పరిశోధన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల్లో భద్రత, డేటా ప్రసార సామర్థ్యాన్ని మెరుగుపరచడం పై దృష్టి కేంద్రీకరించింది.డాక్టర్ సుమహాసన్ తన పరిశోధనను ప్రొఫెసర్ డీ. రాజయలక్ష్మి ఆధ్వర్యంలో (ఇన్-చార్జ్ వైస్ ఛాన్సలర్, విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన పరిశోధన ఆరోగ్య సంరక్షణ డేటా సురక్షిత ప్రసారాన్ని మెరుగుపరచడానికి ప్రాముఖ్యతను కలిగి ఉంది, ముఖ్యంగా డేటా గోప్యత, సమగ్రత మరియు రియల్-టైం ప్రాసెసింగ్ సమస్యలను పరిష్కరించడానికి దోహదపడుతుంది. ప్రస్తుతం, డాక్టర్ సుమహాసన్ గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ (ఆటోనామస్), విశాఖపట్నం లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు, కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకులు మరియు సహ పరిశోధకులు డాక్టర్ సుమహాసన్ కు హార్దిక అభినందనలు తెలియజేశారు. ఆయన సాధించిన విజయం భవిష్యత్తు పరిశోధకులు, విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని వారు ప్రశంసించారు.

అయోడిన్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం : తెర్లం మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు శుక్రవారం ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఢిల్లీ వారిచే అయోడిన్ లోపం ఎటువంటి అనారోగ్యాలు వస్తాయని దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగనవాడి టీచర్స్‌కి అవగాహన సదస్సు రెండు రోజులు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ వై.అశోక్ మాట్లాడుతూ విజయనగరం జిల్లా నాలుగు మండలాలు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఆర్థిక సహాయంతో చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. విజయనగరం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ చెందిన డాక్టర్ ఎం.చైతన్య ఎంబీబీఎస్ అయోడిన్ లోపంవల్ల ఎటువంటి అనారోగ్యాలు వస్తాయని అయోడిన్ ఏ స్థాయిలో తీసుకోవాలి అయోడిన్ లోపించడం వల్ల పిల్లలు గర్భిణీలు స్త్రీలు బాలింతలు ఎటువంటి అనారోగ్యానికి గురవుతారు అన్న విషయాలను వివరించారు. అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్, క్రిటినిజం, ఎదుగుదల లోపం బలహీనత రక్తహీనత అనేది ఏర్పడుతుంది అన్నారు. దాని నిర్మూలించుటకు అయోడిన్ సాల్ట్ ను మాత్రమే వాడాలని ఆకుకూరలు, పప్పు దినుసులు,పాలు, గుడ్లు,డ్రై ఫ్రూట్స్, బీన్స్,క్యారెట్,బెల్లం,చిక్కిళ్ళు, నిత్యం తగు మోతాదులో తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహారాన్ని అందిస్తూనన్నారు.ఈ కార్యక్రమంలో ఓడబ్ల్యు సిబ్బంది తెర్లాం మండలం, ఐసిడిఎస్ పిఓ కే.రాజ్యలక్ష్మి, సూపర్వైజర్ ఉషా రాణి, ఎంపీడీవో ఆర్ రాంబాబు పాల్గొన్నారు.

హాలో విజయనగరం ఛలో పిఠాపురం పోస్టర్‌ను జనసేన నాయకులు ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 14 న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు ఆహ్వానం పలుకుతూ శుక్రవారం విజయనగరం బాలాజీ నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డాక్టర్ అవనాపు భావన దంపతులు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ దంపతులు మాట్లాడుతూ పిఠాపురంలోని చిత్రాడలో జరిగే జనసేన అవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. హాలో విజయనగరం..ఛలో పిఠాపురం..అంటూ జనసేన కేడర్ ను ఆహ్వానిస్తూ ముద్రించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గ జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు. అనంతరం విజయనగరం నియోజకవర్గం కు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు నగరంలోని కోట, గంట స్థంభం, ఎత్తు బ్రిడ్జ్ ప్రాంతాల్లో జనసేన పార్టీ అవిర్భావ దినోత్సవ పోస్టర్ లతో ప్రచారం చేశారు.

ప్రమాదాల నివారణకు స్టాపర్స్ ఉపయోగపడతాయి

విశాలాంధ్ర-రామభద్రపురం : రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాపర్స్ ఎంతగానో ఉపయోగపడ తాయని క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ ఉత్తరాంధ్ర మేనేజరు వెంకటరమణ అన్నారు. శుక్రవారం 10 స్టాపర్ను స్థానిక ఎస్సై వెలమల ప్రసాద్ కు వితరణ రూపంలో పోలీస్ స్టేషన్లో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. వాహనాలు రద్దీ పెరగడం వలన రోడ్డుకు మధ్యలో స్టాపర్స్ పెట్టడం వలన వివాహ నియంత్రణ తగ్గి వాహనం నెమ్మదిగా వెళుతుందని అన్నారు. ప్రమాదాలు జరగకుండా బారీ కెడ్లు చాలా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కంపెనీ గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకుంటుందని తెలిపారు. అలాగే స్టాపర్స్ వితరణ రూపంలో క్రెడిట్ క యాక్సిస్ గ్రామీణ కంపెనీ వారికి ఎస్సై మరియు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ కంపెనీకి సంబంధించిన లైజనగ్ ఆఫీసర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మామిడిలో తామర పురుగుల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : మామిడి లో తామర పురుగు నివారణకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఉద్యాన అధికారి ఎ. వి. ఎస్. వి. జమదగ్ని అన్నారు. జిల్లాలో ప్రధాన ఉద్యాన పంట అయిన మామిడి సుమారుగా 31,060 హెక్టార్లలో సాగులో ఉందన్నారు . దీనిలో ఫల సాయానికి వచ్చిన తోటలు సుమారుగా 28,500 హెక్టార్లలో విస్తరించి ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం మామిడి తోటలలో పణుకులు, సువర్ణరేఖ రకాలు కాయ దశలో ఉండగా, బంగినపల్లి, రసాలు పూత దశ నుండి పిందె దశలో ఉన్నాయన్నారు. డిసెంబరులో కురిసిన అకాల వర్షాల కారణంగా, ఇప్పటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు (అధిక ఉష్ణోగ్రతల), తేమ కారణంగా మామిడిలో తామర పురుగుల ఉధృతి అధికంగా ఉందన్నారు. ఈ పురుగులు పూత, పిందెల నుంచి రసం పీల్చడం వల్ల కాయపై రాతిమంగు ఏర్పడి నాణ్యత దెబ్బతింటుందన్నారు. వీటి నివారణకు తోటలలో నీలం రంగు జిగురు అట్టలను అతికించి (ఎకరానికి 40 చొప్పున) వీటి ఉధృతిని గమనించి థయోమిథాక్సిమ్ 0.3గ్రా. లేదా ఎక్సపోనస్ 0.25 మి.లీ. లేదా ఫిప్రొనిల్ 2 మి.లీ. వేప నూనె లీటరు నీటికి కలిపి రెండు దఫాలుగా మందులను మారుస్తూ పిచికారీ చేసినట్లయితే తామర పురుగును సమర్ధవంతంగా అరికట్టవచ్చు అన్నారు . దీనిపై ఎటువంటి సందేహాలు ఉన్నా రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ/ ఉద్యాన సహాయకులు లేదా సంబందిత మండల ఉద్యాన అధికారి వారిని సంప్రదించవలసినదిగా జిల్లా ఉద్యాన అధికారి కోరారు.

ఉత్సాహంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : రాజీవ్ స్టేడియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏపీఎన్జీ జీవో విజయనగరం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించబడ్డాయి. అన్ని శాఖల యొక్క మహిళా ఉద్యోగులు ఈ ఆటల పోటీలలో పాల్గొన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారి డి. కీర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను, గాల్లో బెలూన్ ఎగరవేసి జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో పెద్ద ఎత్తున అన్ని శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొని ఉత్సాహవంతంగా కబడ్డీ, కోకో ,టెన్ని క్విట్, షటిల్ ,బ్యాడ్మింటన్ ,మ్యూజికల్ చైర్, అన్ని ఆటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వి. రమణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి. శ్రీధర్బాబు ,ఏ .సురేష్, జీవిఆర్ఎస్ కిషోర్, వై .ఆనంద్ కుమార్ ,గోపీనాథ్ జిల్లా కోశాధికారి ఎస్వి . సుధాకర్ ,ఏ .కనకరాజు, ఎల్. తవుడు, జిల్లా మహిళా విభాగ చైర్పర్సన్ కే .ఆదిలక్ష్మి, ఆర్ శ్రీ స్వప్న, కే. రాధిక, మహిళా కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఏపీఎన్జీవోమహిళా విభాగం వారికి అభినందనలు తెలియజేశారు. భాను, పి. ఆదిలక్ష్మి, వి. సౌదామని, ఎస్ విజయలక్ష్మి,పి. భారతీ దీవి, అనురాధ అన్ని ఆటలు పోటీలు నిర్వహించారు.

మెంటాడ : మండల కేంద్రం మెంటాడలోని ఒకరోజు ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక ఎంపీడీవో భానుమూర్తి ఆధ్వర్యంలో భగభగ మండే ఎండలో విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది, గ్రామ సచివాలయం ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి బాలిక డిగ్రీ వరకు చదువుకోవాలని తక్కువ వయసులో జరిగే వివాహాలను నిరోధించాలని మహిళలు తల్లిదండ్రుల పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని బాలికలు విద్యాభ్యాసం పూర్తి చేయకుండా పెళ్లి చేయకూడదని తల్లిదండ్రులు పెళ్లి చేయడానికి ప్రయత్నిస్తే బాలికలు దాన్ని వ్యతిరేకించాలని అంగన్వాడి, పాఠశాల ఉపాధ్యాయులు బాల్య వివాహాలపై బాలికలకు కల్పించాలని బాలికలకు, మహిళలకు సైబర్ క్రైమ్, దిశా తదితర అంశాలపై అవగాహన కల్పించాలని.. అంగనవాడి కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తు సరిగ్గా నమోదు చేయాలని స్కూల్లో చదువుతున్న బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలని, మహిళలు ప్రస్తుతం సమాజంలో పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళా చట్టాలను మరింత పకడ్బందీగా నిర్వహించాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, మహిళపై ఎన్నో నేరాలు ఘోరాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని తదితర నిదాన నినాదాలతో మహిళలు గొంతు కలిపారు. కార్యక్రమంలో వైస్ యం.పి.పి సారిక ఈశ్వరరావు గజపతినగరం ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు మహిళలు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

విజయనగరం టౌన్ : స్థానిక జెఎన్‌టియు జీవిలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికీ ముఖ్య అతిధిగా హాజరైనటువంటి యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వైస్ - ఛాన్సలర్ ప్రొఫెసర్. డి.రాజ్యలక్ష్మి మాట్లాడుతు, ముందుగా మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. సొసైటీలో మహిళలు ఉన్నతమైన స్థానంలో ఉన్నారన్నారు. సృష్టి మనుగడకు కారణం మహిళ అని తెలిపారు ఆమె శక్తిని గుర్తు చేసుకొని సొసైటీ కి ఎంతవరకు మంచి చెయ్యగలమో అంతవరకు చేయాలన్నారు. మనలో ఉన్న దైర్యం, శక్తి, సామర్థ్యాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలన్నారు. మహిళలు ఎటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ తమ కుటుంబ సభ్యులను, సమాజాన్ని ముందుకు నడిపించగలరని అన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్. జి జయసుమ మాట్లాడుతూ ప్రతీ మహిళ తన ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుని తన ఇంటిని, సమాజాన్ని కూడా ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండేటట్లు కృషి చేయాలన్నారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. ఆర్. రాజేశ్వరరావు మాట్లాడుతు, మహిళా సారథ్యం అన్నీ రంగాలలో ఉందని, మన యూనివర్సిటీలో కూడా మహిళా ఉద్యోగులు ఉన్నతమైన స్థానంలో ఉండి పరిపాలిస్తున్నారని అన్నారు. పురుషులకు ఎంతమాత్రం తీసిపోకుండా మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జిల్లా ఆడిట్ అధికారిణి బి.అరుణ కుమారి మాట్లాడుతూ, అన్నీ రోజులు మహిళలవే నని మహిళా ప్రమేయం లేని రోజు లేదన్నారు. ప్రస్తుతం యూనివర్సిటీలో మహిళలు అత్యున్నతమైన స్థానాల్లో పనిచేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ రమ్య అగస్థి, డాక్టర్. బి. నళిని పాల్గొన్నారు అనంతరం వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

బాడంగి : గౌరవించడం ప్రతి ఒక్కరు బాధ్యతని బాడింగి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అన్నారు. స్థానిక జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులందరూ కలసి మహిళా ఉపాధ్యాయు తెంటు వెంకట లక్ష్మి, శారద, కళ్యాణి, విజయమ్మ, నారెమ్మ,హసీనా, పద్మ వీరితో పాటు పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు,స్వీపర్లను కూడా ఘనంగా. శని వారం సన్మానించారు .ఈ సందర్బంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది మార్చి 8న జరుపుకుంటారని మన సమాజంలో స్త్రీ పాత్ర వెలకట్టలేనిదని,నేడు స్త్రీలు అన్ని రంగాలలో దూసుకుపోయి అభివృద్ధి పదంలో నడుస్తున్నాయని అన్నారు మా పాఠశాల ఉపాధ్యాయినులు పిల్లలకు విద్యాబుద్దులు నేర్పటంలో విశేషమైన కృషి చేస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : పట్టణంలో గాజుల రేగ వద్ద ఉన్న నారాయణ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు దీనిలో భాగంగా మహిళ ఉపాధ్యాయులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగు భాషా సేవా సంఘం అధ్యక్షులు ఆర్.బి రామానాయుడు, పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు హాజరయ్యారు. సీనియర్ ఉపాధ్యాయిని అదు సిహెచ్. భారతీని సాలువతో సత్కరించారు ఈ సందర్భంగాఆర్.బి. రామానాయుడు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుంటే దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు మాట్లా డుతూ మహిళలు సహనం, త్యాగం, ప్రేమ, కార్యసిద్ది లక్షణలతో ముందుండి కుటుంబాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వైవి రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ తమ రంగాలతో పాటు ఇతర రంగాల్లో కూడా పురుషులతో సమానంగా ప్రతిభ చూపిస్తున్నారని అన్నారు. మహిళా ఉద్యోగులకు కొంతమందికి మేమంటేలు అందజేస్తూ

దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి వాణిశ్రీ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి జాతరకు 400 మంది పోలీసులతో బందోబస్తు

సీసీ కెమెరాలు డ్రోన్లతో నిరంతరం పర్యవేక్షణ: డీఎస్పీ రాఘువులు

విశాలాంధ్ర-రాజాం : రాజాం శ్రీపోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతరకు 400 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నట్టు చీపురుపల్లి డిఎస్పి ఎన్. రాఘవులు తెలిపారు. ఆయన శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో జాతరకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యల గూర్చి వివరించారు. 27 సిసి కెమెరాలు, డ్రోన్లు ఏర్పాటు నేరుగా ఎస్పి పర్యవేక్షణ ఈ ఏడాది జాతరకు ప్రత్యేకంగా 27 సిసి కెమెరాలు , డ్రోన్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. డ్రోన్ లను నేరుగా ఎస్పి పర్యవేక్షిస్తారని తెలిపారు. అక్కడ నుంచి ఎప్పటికప్పుడు తమకు సమాచారం, ఆదేశాలు వస్తాయని తెలిపారు. సిసి కెమెరాల ద్వారా స్థానిక పోలీసులు జాతరలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తుంటారని చెప్పారు. 8 పార్కింగ్ స్థలాల ఏర్పాటు సందర్భానుచితంగా రద్దీ నియంత్రణ చర్యలు జాతరలో ట్రాఫిక్ రద్దీ సమస్య తలెత్తకుండా అనేక చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. 8 చోట్ల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అయితే, రద్దీ ని ఎప్పటికప్పుడు అంచనా వేసి, వాహనాల రాకపోకలకు అనుమతులు ఇవ్వడం, నియంత్రించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మంగళవారం, బుధవారం బొబ్బిలి సెంటర్ నుంచి గుడి వరకు వాహనాల రాకపోకలు పూర్తిగా నియంత్రించడం జరుగుతుందన్నారు. ముందుగా గుడి నుంచి ప్రతీ పాయింట్ వద్ద పరిస్థితిని గమనిస్తూ, తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల దారి మళ్లింపు జాతర రోజుల వాహనాలను చీకటిపేట జంక్షన్ వద్ద నుంచి గార్రాజు చీపురుపల్లి, బొద్దాం మీదుగా రాజాం కు మళ్లిస్తామని, అదే విధంగా బొబ్బిలి వైపు వెళ్లే వాహనాలను కూడా ఆ రూట్ లోనే పంపించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ.కె.అశోక్ కుమార్, ఎస్సై వై.రవికిరణ్ పాల్గొన్నారు.

జనఔషది ద్వారా అతితక్కువ ధరకే మందులు

వినియోగించుకోవాలని కలెక్టర్, ఎంపి పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జన ఔషది ద్వారా కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ధరకే మందులను అందిస్తోందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. 7వ జన ఔషది దినోత్సవాన్ని పట్టణంలోని డిసిఎంఎస్ జన ఔషది మందుల దుఖాణం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంబేద్కర్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మందులషాపును సందర్శించి కొనుగోలు చేశారు. మందుల ధరలను ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎంపి కలిశెట్టి మాట్లాడుతూ, అతి తక్కువ ధరకే పేదలకు మందులను అందించేందుకు జన ఔషది విక్రయ శాలలను ప్రధాని మోది ప్రారంభించారని చెప్పారు. ఇతర మందుల షాపుల్లోని ధరలతో పోలిస్తే, జన ఔషది షాపుల్లో దాదాపు మూడోవంతు ధరకే అతినాణ్యమైన మందులు లభిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని షాపులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మార్చి 1 నుంచి 7వ తేదీ వరకు జన ఔషది వారోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనరిక్ ఔషదాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించినట్లు చెప్పారు. నాణ్యతను ధృవీకరించి మరీ జన ఔషదిలో మందులు విక్రయిస్తారని తెలిపారు. ఇతర మందులతో పోలిస్తే ధర చాలా తక్కువగా ఉన్నప్పటికీ, ఇవి అన్నివిధాలా శ్రేయస్కరమని పేర్కొన్నారు. వీటిని వినియోగించుకోవాలని కోరారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో కూడా జనరిక్ మందులను సిఫార్సు చేసే విధంగా, విక్రయించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, ఔషద నియంత్రణ శాఖ ఎడి రజిత, డిటిఓ డాక్టర్ రాణి, డిసిఎంఎస్ మేనేజర్ సాయికుమార్, ఔషద నియంత్రణాధికారులు లలిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు మరియు పోలీసు కుటుంబాలకు చెందిన మహిళలకు జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వైద్య శిబిరానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా మాట్లాడుతూ - మహిళా సాధికారత వారోత్సవాల్లోభాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహిళా పోలీసు ఉద్యోగులు మరియు పోలీసు కుటుంబాల మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబంలో మిగిలిన సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కావున, ప్రతీ మహిళ తన వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. కుటుంబంలో ఇంటి బాధ్యతలు నిర్వహించే మహిళ అనారోగ్యం పాలైతే, వారి కుటుంబం మొత్తం అస్తవ్యస్తం అవుతుందన్నారు. కావున, ప్రతీ మహిళ తన ఆరోగ్యంను పని ఒత్తిడితో నిర్లక్ష్యం చేయకుండా, ప్రాధమిక స్థాయిలో ఆరోగ్య సమస్యను గుర్తించి, చికిత్సను పొందాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని పోలీసు ఉద్యోగులు, పోలీసు కుటుంబాల మహిళల ఆరోగ్యంను పరీక్షించేందుకు తిరుమల మెడికవర్ ఆసుపత్రివారి సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈ వైద్య శిబిరంలో గైనిక్ స్పెషలిస్టు డా.యమున, జనరల్ ఫిజీషియన్ డా.జీవిత పాల్గొని, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్స నిర్వహించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న మహిళలెవరికైనా ఇతర స్పెషలిస్టు వైద్యుల సహాయం, చికిత్స అవసరమైతే, వారిని మెడికల్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లుగా జిల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, తిరుమల మెడికవర్ వైద్యులు గైనికాలజిస్టు డా. యుమున, జనరల్ ఫిజీషియన్ డా.జీవిత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి, టాస్క్ ఫోర్స్ సిఐ బంగారుపాప, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్. గోపాలనాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, తిరుమల ఆసుపత్రి పిఆర్వోలు మురళి, సత్యన్నారాయణ మరియు ఆర్.ఎస్.ఐ.లు, మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భోగాపురం ఎయిర్ పోర్ట్‌లో యువతకు ఉపాధి కల్పించాలి

లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీసెట్టి బాజ్జి

విశాలాంధ్ర-మెంటాడ : జిల్లాలోని భోగాపురంలో నిర్మాణాలు చేపట్టిన నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనుల్లో,ఉద్యోగాలలో స్థానిక జిల్లాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి సెట్ బాబ్జి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పర్యటించిన ఆయన స్థానిక కూటమి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోతున్న భోగాపురం నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణ దశలోనే విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించి సుమారు పదివేల మంది యువతకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఈ విషయమై స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పరిగణం లోనికి తీసుకుని యువతకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. వివిధ రంగాలలో యువతకు చక్కటి తర్ఫీదునిచ్చి ప్రోత్సహించి మంచి భవిష్యత్తును ఇవ్వాలని లోక్ సత్తా పార్టీ తరపున కోరుతున్నామని అన్నారు. స్థానిక జిల్లా యువతకు ఉద్యోగాలు వచ్చేలా కూటమి ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజగోపాల్, ఇప్పలవలస గోపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపోలిపల్లి పైడితల్లి అమ్మవారి నేత్రోత్సవం

విశాలాంధ్ర-రాజాం : శుక్రవారం సాయంత్రం గం. 6-12 నిమసాలకు శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారికి వ్యవస్థాపక ధర్మకర్తలు వాకచర్ల వారి కుటుంబీకులచే నేత్రోత్సవ కార్యక్రమం జరిగింది. ఆలయ అనువంశిక ధర్మకర్త వాకచర్ల దుర్గాప్రసాద్ ఇంటి నుండి శ్రీ అమ్మవారి ఆలయం వరకు మేళ, తాళములు, పగటి వేషాలతో వచ్చి శ్రీఅమ్మవారికి పసుపు, కుంకుమలు పట్టు వస్త్రములు అత్యంత భక్తి శ్రద్ధలతో సాయంత్రం 6 గంటల 12 నిమిషాలకు సమర్పించారు. రాత్రి గం. 7-18 ని.లకు శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారిని కొండంపేటలో గల వనం గుడి నుండి ఘటాల పూజారి లంకలపల్లి సత్యనారాయణ వంశీయులు ఆలయంలో అమ్మవారికి ఖడ్గపూజ చేసి కొండంపేటలో ఉన్నటువంటి వనం గుడికి అమ్మవారి ఘటాలను తీసుకుని వెళ్లారు. అమ్మవారి ఘటాలను ఈ మూడు రోజులు వనం గుడిలోనే పూజలు నిర్వహించి మంగళవారం సాయంత్రం తిరిగి అమ్మవారు ఘటాలు ఆలయానికి తీసుకుని వస్తారు. ఈ నేత్రోత్సవంలో వాకచర్ల వారి కుటుంబ సభ్యులు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు వందల మంది పాల్గొన్నారు.

పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి : మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ ప్రజలు మున్సిపల్ కు చెల్లించవలసిన ఇంటి పన్నులు ఖాళీ స్థలాల పన్నులు కులాయి పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. పన్నులు వసూలకు ఈ నెల 8 నుండి 9 వరకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వార్డు సచివాలయ సిబ్బందితో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రీ ఫోర్ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్వేలో కార్యదర్శులు లాగిన్ లో నమోదు చేయవలసిన పూర్తి వివరాలు తెలియజేశారు. వార్డు సచివాలయ కార్యదర్శులు పి4 సర్వేపై వార్డు సచివాలయ కార్యదర్శులు ఇంటికి వెళ్లి వారి ఇంటి యజమాని అనుమతి తీసుకొని ఇల్లు, విద్యుత్ వినియోగం, ప్రభుత్వ ఉద్యోగం, ఆదాయం, భూమి వివరాలు వగైరా సేకరించి నమోదు చేయాలని ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలు పేదవారికి వచ్చే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జగన్మోహన రావు, మేనేజర్ రాఘువాచార్యులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పాత విమానాశ్రమని ఆర్డీవో రామ్మోహన్రావు పరిశీలన

విశాలాంధ్ర-బాడంగి : చాలా దశాబ్దాలుగా నిరుపయోగముగా ఉన్న పాత బాడంగి విమానాశ్రయాన్ని ఆర్డీవో రామ్మోహన్ రావు తోపాటు విమానాశ్రయం సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న సుమారు రన్వే లను సంబంధిత భూములను వారి పరిశీలించారు. ఈ ప్రాంతంలో ఆయుధ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఈ భూములను పరిశీలించిన చేస్తున్నట్లు తెలుస్తుంది. దశాబ్దకాలంగా ఈ విమానాశ్రయం వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు పలుదపాలు పరిశీలన చేయడం జరుగుతూనే వస్తుంది. అయితే భోగాపురం విమానాశ్రయం నిర్మాణం చేయడంతో ఈ విమానాశ్రయము నావి అధికారుల ఆధీనంలో తీసుకుంటే బాగుంటుందని సంకల్పంతో నావే అధికారులు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా గతంలో పలుమార్లు ఈ భూములను పరిశీలన చేయడంతో పాటు ఇటీవల నావే అధికారులు సంబంధిత పరిశీలిస్తున్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రూరల్ సీఐ బి.లక్ష్మణరావు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రూరల్ సీఐబి లక్ష్మణరావు అన్నారు శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువత మాదకద్రవ్యాలకు బానిసై తమ జీవితాలను పాడు చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికే తను బాధ్యతలను చేపట్టిన నాటినుండి యువతకు గ్రామాల్లో సైతం మాదకద్రవ్యాలపై అవగాహన నిర్వహించడంతోపాటు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలంటే తల్లితండ్రులు నిరంతరం వారి యొక్క పనితీరును పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఇటీవల కాలంలో గంజాయి నేరస్తులుగా దొరుకుతున్న వారు ఎక్కువగా యువత ఉండడం అత్యంత బాధాకరం అన్నారు. ఎంతో బంగారు భవిష్యత్తు ఉండే విద్యార్థులు ఇటువంటి మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దన్నారు. రానున్న కాలంలో తమ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో కళాశాలలో వివిధ కార్యక్రమాలను మాదక ద్రవ్యాలపై నిర్వహిస్తామన్నారు. అలాగే ప్రస్తుతం గ్రామాల్లో పండుగలు జరుగుతున్న నేపథ్యంలో బెల్ట్ షాపులు కోడిపందాలు తదితరు వాటిపై నిఘా పెంచామన్నారు. అదేవిధంగా దాబాల్లో మద్యం సేవించిన,అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.